హైవేలో హైరానా..


వెంకటాపురం-ముదిగొండ గ్రామాల సమీపంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డుకు ఆనుకుని ప్రమాదకరంగా ఉన్న బ్లాస్టింగ్ రాళ్లు

నేషనల్ హైవే.. ఎటూ చూసినా రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లే వాహనాలు. జాతీయ రహదారి రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి నిబంధనలున్నాయో తెలియదుగాని ఇంకా మిగిలిన పనులు వదిలేసిట్లున్నారు. దీంతో సర్వీస్ రహదారుల ఇరువైపులా అసంపూర్తిగా కనిపిస్తోంది. ఇదిలా ఉండగా కోదాడ-వెంకటగిరి వరకు నూతనంగా నిర్మించిన నేషనల్ హైవేలో ముదిగొండ మండలం గోకినేపల్లి, వెంకటాపురం-ముదిగొండ గ్రామాల సమీపంలోని రహదారి సర్వీస్ రోడ్లకు ఆనుకుని ఉన్న కొన్ని గుట్టలకు బ్లాస్టింగ్‌లు చేసి వదిలేశారు. మిగిలిన రాళ్లగుట్ట నెర్రలుబారి, ప్రమాదకరంగా మారాయి. పక్కనే రహదారి ఉండడంతో వేల వాహనాలు వచ్చి వెళ్తున్నాయి. ఇలానే గుట్టల రాళ్లను వదిలేస్తే ఎప్పుడు ఏం జరుగుతుందో కూడా చెప్పలేని పరిస్థితి. ఇకనైనా అధికారులు రాళ్లగుట్టను తొలగించి ఇబ్బంది కలగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

– ముదిగొండ

ప్రమాదకరంగా పినపాక కాజ్‌వే

ఆదమరిస్తే వాగులోకే..


అధ్వానంగా మారిన లో లెవల్ వంతెన రోడ్డు (ఇన్‌సెట్) సైడ్ గ్రిల్స్ లేక ప్రమాదకరంగా ఉన్న దృశ్యం

పినపాక – వెంకటాపురం గ్రామాల మధ్య వాగుపై ఉన్న వంతెన ప్రమాదకరంగా తయారైంది. పదిహేనేళ్లక్రితం నిర్మించిన ఈ వంతెన చివరి దశకు చేరింది. వంతెన నిర్మాణ సమయంలో జరిగిన లోపాల కారణంగా బాగా దెబ్బతింది. లో లెవల్ వంతెన మధ్యలో రోడ్డు పాడైపోయి గుంతలు ఏర్పడడంతో చువ్వలు కనిపిస్తున్నాయి. రోడ్డుకు రెండు వైపులా ఉన్న సిమెంట్ గ్రిల్స్ కూడా పాడైపోయాయి. నిత్యం బ్రిడ్జిపై నుంచి పలుగ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. గ్రిల్స్ లేకపోవడంతో రాత్రివేళ్లలో వంతెన దాటాలంటే భయంభయంగా ప్రయాణించాల్సి వస్తుంది. శిథిలమై ప్రమాదకరంగా మారిన వంతెనను.. అధికారులు మరమ్మతులు చేయించి ఆదుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

– తల్లాడ

క్లుప్తంగా

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

తల్లాడ: గర్భిణులు ప్రతి రోజు పోషకాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి ఐ.రత్న మనోహర్ అన్నారు. శుక్రవారం తల్లాడ పీహెచ్‌సీలో గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యపరీక్షలు చేయించుకొవాలన్నారు. సరైన పోషకాహారం ఉంటే సహజ ప్రసవం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నీలిమ, నేష్మా, సూపర్‌వైజర్ భద్రమ్మ, యోగా ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, ఎఎన్ఎం పద్మ, అరుణిమ, మరియమ్మ పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

కొణిజర్ల: మండలంలోని బోడియాతండా పంచాయతీ శ్మశాన వాటిక సమీపంలో ఏర్పాటు చేసిన బోరును స్థానిక మాజీ ప్రజాప్రతినిధి తన వ్యావసాయ అవసరాలకు బోరు నీటిని వాడుకోవడంతో పాటు, 'మిషన్' పైప్‌లైన్ ద్వారా ఇతరులకు నీటిని పంపించి వ్యాపారం చేస్తున్నాడని స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆర్ఐ అశోక్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇకపై ఇలాంచి చర్యలకు పాల్పడొద్దని, పైప్‌లైన్ నిర్మాణాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి


మాట్లాడుతున్న ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు

కారేపల్లి: బాల్య వివాహాలను నిర్మూలించాలని ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దమడెంపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ దీపికలకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెళ్లిల్ల సీజన్ ప్రారంభమవడంతో పల్లెల్లో అవగాహన లోపంలో మైనర్లకు వివాహాలు చేస్తే సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. అంగన్‌వాడీల్లో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు సరైన పోషకాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు గీతాబాయి, సీసీ పగడాల పుష్ప, సోందు తదితరులు పాల్గొన్నారు.

18న రైతుల మహాధర్నా


కల్లాల్లో మిర్చి పంటను పరిశీలిస్తున్న బొంతు రాంబాబు

ఏన్కూరు: ఖమ్మం జిల్లాలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ.. ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. అసలే తెగుళ్ల కారణంగా దిగుమడి తగ్గితే.. దీనికి తోడు మిర్చి ధర సగానికి సగం పడిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోళ్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా సత్యనారాయణ, దొంతిబోయిన నాగేశ్వరరావు, రాములు, పద్మ, కమలమ్మ, భిక్షం, జానీ, వీరయ్య, రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీమాను సద్వినియోగం చేసుకోవాలి


రూ.2 లక్షల బీమా చెక్కు అందిస్తున్న ఆర్ఎం లింగస్వామి

తల్లాడ: ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ గోపగాని లింగస్వామి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పొన్నెబోయిన నరసింహారావు కుటుంబానికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును తల్లాడ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఆర్ఎం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎం ఎస్‌బీవై, పీఎం జేజేబీవై, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.1,000 చెల్లిస్తే ప్రమాదంలో మరణించిన కుటుంబానికి రూ.20 లక్షలు, రూ.2,000 చెల్లిస్తే.. రూ.40లక్షలు బీమా పొందవచ్చన్నారు. రూ.20 చెల్లిస్తే రూ.2 లక్షల బీమా పొందవచ్చన్నారు. ఈ పథకాలు.. మరణించిన వారి పిల్లల చదువులకు, లేదా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ తల్లాడ బ్రాంచ్ మేనేజర్ ఎం.ఫణికుమార్, ఫీల్డ్ ఆఫీసర్ కె.శ్రీనివాస్, అకౌంటెంట్ వై.భీమ్‌రాజ్, క్యాష్ అధికారి వెంకటేశ్వరరావు, క్లర్క్ నాగరాజు, బి.సురేష్, ఎస్.మోహన్‌రావు, శరత్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి కావడి ఉత్సవం


కావడి ఉత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఏన్కూరు: మండలంలోని బురదరాఘవాపురంలోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలోని వల్లీ దేవసేన సమేత పంచనాగ ఛత్రధర సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం 8వ వార్షికోత్సవం సందర్భంగా మహాకావడి ఉత్సవం నిర్వహించారు. అనంతరం 11 గంటలకు సుబ్రహ్మణ్య పాశుపత హోమం నిర్వహించారు. పూర్ణాహుతి హోమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు స్వామి తిరుకల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ


పూజలు చేస్తున్న పండితుడు వాసుదేవా చార్యులు

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లి మున్నేరు వద్ద గంగమ్మ తల్లి విగ్రహ పత్రిష్ఠ కార్యక్రమాన్ని శుక్రవారం వేద పండితుడు బొర్రా వాసుదేవాచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో విగ్రహ దాత లింగం రాంబాబు, గ్రామపెద్దలు నరేష్, మంగారావు, జానికి రాములు, ప్రకాష్, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన


ప్రాజెక్ట్ రికార్డులు పరిశీలిస్తున్న ఉపాధ్యాయుల బృందం

కొణిజర్ల: ఎస్సెస్సీ విద్యార్థులకు ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం మండలంలో శుక్రవారం ప్రారంభమైంది. హెచ్ఎంలు కె.మార్క్, కె.లక్ష్మీనారాయణ, పి.శివనారాయణ, బి.కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సబ్జెక్ట్‌ల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులు రాసిన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన రికార్డులు పరిశీలించి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వేసిన మార్కులను పరిశీలించారు. ఎంఈఓ డి.అబ్రహం వెరిఫికేషన్‌ను పర్యవేక్షించారు. శుక్ర, శనివారాలు రెండురోజుల్లో వెరిఫికేషన్ పూర్తి అవుతుందన్నారు. అనంతరం మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగింపు


జేసీబీతో వైరా - మధిర రోడ్డులో ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కమిషనర్ జాతీయ రహదారికి ఇరువైపుల ఫుట్‌పాత్‌లపై ఉన్న దుకాణాదారుల షాపులకు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. అనంతరం ఆక్రమించిన షాపులన్నింటిని తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లపై ఎటువంటి దుకాణాలు ఏర్పాటు చేయొద్దని.. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా సహకరించాలన్నారు. తల్లాడ రోడ్డు, మధిర రోడ్డు, ప్రాంతాలలో ఫుట్‌పాత్‌పై ఉన్న బండ్లు, చిన్నపాటి దుకాణాలను తొలగించారు.

సాగునీరు అందించాలి

కల్లూరు: సాగునీరు అందించాలని శుక్రవారం మండలంలోని లింగాల, వాచ్యా నాయక్ తండా రైతులు ఎస్ఈ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు. లింగాల మేజర్ ఆయకట్టు కింద 50 ఎకరాల్లో వేసిన వరిపాలం నీరు లేక ఎండిపోతుందన్నారు. చివరి ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. వారబందీ విధానాన్ని తీసేసి చివరి భూములకు నీరందించాలని రైతుల ఎస్ఈ వాసంతి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఎస్ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంతారావు, కృష్ణ, దామాల దయాకర్, వెంకటేశ్వరరావు, వేము మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టీమ్‌కు టీషర్టులు అందజేత

ఏన్కూరు: ఈ నెల 16 నుంచి ఖమ్మంలో నిర్వహించనున్న రాజీవ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఏన్కూరు జట్టుకు శుక్రవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా టీషర్టులు అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, తాళ్లూరి నవీన్, సేవ్యానాయక్, నల్లమల శివకుమార్, మేడా ధర్మారావు, నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే


టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌తో ఎమ్మెల్యే, నాయకులు

వైరా: కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన, ఎస్సీ వర్గీకరణపై శుక్రవారం నిర్వహించిన పవర్‌పాయింట్ ప ప్రజెంటేషన్‌లో ఎమ్మెల్యే రాములు నాయక్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరరావు, మహ్మద్ జావేద్, నారాయణరావు, సౌజన్య, బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.58,116 విరాళం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని ద్వారకాపురి కాలనీలో మార్చి 9వ తేదీన ప్రతిష్ఠ జరగనున్న శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయానికి అవని వెంచర్‌కు చెందిన తలసిల వెంకట సుబ్రమణ్యం, వరలక్ష్మి దంపతులు శుక్రవారం రూ.58,116లు ఆలయ కమిటీకి విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, వందనపు సత్యనారాయణ, రాగాల చంద్రారెడ్డి, సోమిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం


చెక్కు అందజేస్తున్న సత్యనారాయణ

ముదిగొండ: మండలంలోని అమ్మపేటకు చెందిన ఊటుకూరి అస్మిత అనే వైద్య విద్యార్థినికి.. పవర్‌మెక్ ప్రతినిధి కంభంపాటి సత్యనారాయణ శుక్రవారం రూ.50వేల చెక్కును వితరణగా అందించారు. ఆమెకు ప్రతీ ఏడాది ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ముదిగొండకు చెందిన మర్లపాటి వెంకటేశ్వర్లు, పవర్‌మెక్ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎర్రుపాలెం: మండలంలోని మసీదులో శుక్రవారం ముస్లిం ఐక్య వేదిక సంఘం–2025 క్యాలెండర్లను ఆసంఘం మండల కమిటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముస్లింల సమస్యలు చర్చించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నాగుల్‌మీరా, మహబూబ్ సుభాని, షాబాష్, జానీ, బాజీ, షరీఫ్, మౌలాలి తదితరులున్నారు.

జాతర నిర్వహణపై సమీక్ష


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ నర్సింహారావు, అధికారులు

వైరారూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురంలోని శ్రీ రామలింగేశ్వస్వార స్వామి ఆలయంలో ఈ నెల 26 నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి జాతర నిర్వహణపై శుక్రవారం ఖమ్మం ఆర్డీఓ ఓ. నర్సింహారావు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం బస్సులు తిప్పాలని, పుణ్యస్నానాలకై వైరా నదిలో నీటిని విడుదల చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం జాతర నిర్వాహణ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. పార్కింగ్ సౌకర్యార్థం 5ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని స్నానాల లక్ష్మీపురం గ్రామస్తులు ఆర్డీఓకు వినతి అందించారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీఓ సరస్వతి, ఆలయ ఈఓ హరి చంద్రశేఖర్, ఎంపీఓ జ్యోత్స్నదేవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

17న వేమన శతకపద్య గళార్చన

సత్తుపల్లిటౌన్: అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులతో వేమన శతకపద్య గళార్చన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు బి.మధుసూదన్‌రాజు, గార్లపాటి రామకృష్ణ, పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పద్య గళార్చన కరపత్రాన్ని ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మట్టా దయానంద్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ఈ నెల 17న సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నామని.. సుమారు 200మంది విద్యార్థులు వేమన శతకాన్ని కంఠస్థం చేసి అందరు ఒకేసారి సామూహిక పద్యపఠనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌బాబు, నర్సింహారావు, కమల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ రూల్స్, పదోన్నతులు సాధిస్తా..

కల్లూరు: గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన వారు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఏమీ చేయలేకపోయారని, ఈ విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తించి ఈ ఎన్నికల్లో గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ప్రచారంలో భాగంగా నాయకులు మండలంలో శుక్రవారం పర్యటించగా ఉపాధ్యాయులను కలిశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్, అర్హులకు జూనియర్, డైట్ లెక్చరర్లు, ఎంఈఓ, డిప్యూటీ డీఈఓ పదోన్నతుల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు అనీల్‌కుమార్‌తో పాటు చంద్రశేఖర్, శ్రీనివాసరావు, దిగుమర్తి శిరీష, వరకా రామారావు, పసుపులేటి వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

వీవీ విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వీవీ విద్యాలయం పాఠశాల పూర్వ విద్యార్థులు జెఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపారు. పాఠశాలలో పది వరకు చదివిన అట్టునూరి లక్ష్మి నాగ వెంకటేశ్వరరెడ్డి, హసవత్ జశ్వంత్ రామ్, కుర్సం గిరిధర్, కడలి సత్య సాయి, గొర్ల నాగసాయి వర్షిత్ రెడ్డి, మిరియాల నిరీక్ గుప్తా, మందపాటి గురు సాయి తేజరెడ్డి ప్రతిభ చూపారని పాఠశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి తెలిపారు. వీరిని పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ వంశీక్రిష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

డబ్బులు ఇప్పించండి


ఆర్డీఓ రాజేందర్‌కు వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కల్లూరు: కులగణన సర్వే చేసిన ఎన్యూమరేటర్లకు (డేటా ఎంట్రీ ఆపరేటర్లు) డబ్బులు ఇప్పించాలని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ ఎల్.రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సర్వే విజయవంతంగా పూర్తి చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ లక్ష్యాలకు తగిన విధంగా పని చేశారన్నారు. ఇప్పటి వరకు తగిన పారితోషక రుసుము సిబ్బందికి అందలేదన్నారు. స్పందించిన ఆర్డీఓ.. కలెక్టరేట్‌కు విషయాన్ని నివేదించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, సుధీర్, శ్రీనివాసరెడ్డి, అశోక్, తిరుపతమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నివాళి..


జవాన్లకు నివాళులర్పిస్తున్న స్విమ్మర్స్ అసోసియేషన్ బాధ్యులు

మధిర: ఆరేళ్ల క్రితం పుల్వామాలో పాకిస్తాన్ ముష్కరులు చేసిన దాడిలో అమరులైన సీఆర్పీ ఎఫ్ జవాన్లకు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన శుక్రవారం నివాళులర్పించారు. ఈసందర్భంగా జవాన్ల చిత్రపటాల వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించి భరతమాత రక్షణకు ప్రాణాలు అర్పించిన వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగా నరసింహారెడ్డి, చుక్కా రాంబాబు మాట్లాడారు. ఇంకా ఈకార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, చల్లా సత్యనారాయణ, రంగిశెట్టి శ్రీనివాసరావు, లింగంపల్లి అప్పారావు, చలువాది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పుల్వామా అమరులకు..


పుల్వామా వీరులతో పాటు, మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఏన్కూరు: పుల్వామా ఉగ్రదాడిలో అశువులు బాసిన అమర జవాన్లకు శుక్రవారం ఏన్కూరులో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక టీజీ ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో బీజేపీ మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో.. పుల్వామా అమర జవాన్ల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. అదే విధంగా మాజీ కేంద్రమంత్రి దివంగత సుష్మాస్వరాజ్ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కృష్ణ, శ్రీనివాసరెడ్డి, సునీల్‌కుమార్, రవికుమార్, చారి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.